[illegible]

మోహవిలాస శతకము

భారతీప్రచురములు 9

మాయావిలాసశతకము

ఇది

శ్రీ క్రొవ్విడి శేషవేంకట కాశీపతిగారిచే

రచింపఁబడి

మచిలీపట్నం రాంజీ కంపెనీవారిచే

ప్రకటింపఁబడియె.

మచిలీపట్నం :

శ్రీ రాంజీ ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

 1922. [వెల 2 అ.

భూమిక

ప్రపంచంబున నీతి భక్తి జ్ఞాన బోధకంబులగు గ్రంథంబులలో శ్రీ మద్భాగవతము, శ్రీకృష్ణ కర్ణామృతము, భర్తృహరి మొదలుగాగలవి యుత్తమంబులయి వెలుంగుచున్నవి పండితజన హృద్యంబులగుచున్నయవికాని పామరుల నాకర్షింపం జాలకున్నవి. కాని వేమన పద్యములు, సుమతి శతకము, దాశరథీ శతకము, మొదలగునవి పండిత పామర జనోల్లాసకరంబులై తనరుచుండుటయేకాక తేట తెనుంగు పదంబులతో రంజిలి చక్కగా హృదయాకర్షణంబుం జేయ సమర్థంబులగుట యందఱకుం దెల్లంబెయగు. మఱియు, నక్షరాభ్యసన యోగ్యంబగు ప్రాయంబున

సహితము బాల బాలికలకు నేర్ప ననువగు శైలి నుంటచే నాంధ్ర మండలంబున బిడ్డలుగల యింట వాటికిఁగల వ్యాప్తి ప్రౌఢ ప్రబంధాదులకులేదు. ఈ శతకంబుల వెలయు స్వల్పముగ నుండుటఁజేసి సకల జనులకు సులభ లభ్యంబు లగుచున్నవి. ఇట్టి చిన్న శతకంబులు వ్యాపక మయినకొలఁది నీతి భక్తి జ్ఞాన వైరాగ్యాది బీజంబులు పామరుల మనంబులఁ బాదుకొని కాలక్రమంబున వారిని సుగుణ సంపన్నులుగను భక్త సత్తములుగను జేయఁగలవని మా విశ్వాసము.

ఈ ‟మాయావిలాస” శతక రచయితలగు శ్రీ క్రొవ్విడి శేష వేంకట కాశీపతి గారిందు భగవత్ప్రార్థనాదికములేగాక, సృష్టి వైచిత్ర్యాది

వర్ణనములు, దేశభక్తి ప్రబోధములు, సంఘ సంస్కారోపదేశములు మొదలగు ననేక విషయంబులఁ జేపట్టి కడు రమ్యంబుగఁ జిత్రించిరి. దీని ప్రకటనాస్వాతంత్ర్యము మా కొసంగినందుల కువారి కెంతయుఁ గృతజ్ఞులమగుచు గుణగ్రహణ పారీణులగు నాంధ్ర మహాజనుల కర్పించుచున్నారము.

మఱియుఁ దీనిఁగూర్చి 'యాంధ్ర స్కాట్టు' నఁ బ్రఖ్యాతులగు మ. రా. రా. శ్రీ॥ చిలకమర్తి లక్ష్మీనృసింహం పంతులుగారు సదభిప్రాయమును దయచేసి యున్నారు. దాని నీ పొత్తంబున ముందు జేర్చియున్నారము.

ఈ శతకమునందున్న దోషములను దయతో దెలిపిన బునర్ముద్రణమందు సవరించుకొందుమని విన్నవించుచున్నారము.

మచిలీపట్నం,
18-10-22.

ఇట్లు భారతీసేవకులు,
రాంజీ కంపెనీ.



అభిప్రాయము

మహారాజశ్రీ కొంపివ్వడి శేష వేంకట కాశీపతి గారు రచియించిన “మాయావిలాస” శతకము నేను విని సంతసించితిని. ఈ శతకమునందు భక్తి, జ్ఞానము, వైరాగ్యము, లోకానుభవము మొదలగు విశేష విషయములతో గర్భితములైన సీసపద్యములు 105 కలవు. ఈ శతకము కవిగారు తల్లి కంకితముజేసి “మాతృదేవో భవ” యను వేదోక్తిని తన వర్తనముచేత స్థిరపఱచిరి. పద్యములు మనోహరములై భక్తిరస ప్రధానములై పఠనీయములై యున్నవి.

రాజమహేంద్రవరము.
22-4-1920.

ఇట్లు,
చి॥ లక్ష్మీనరసింహాము.

అంకితము.

సీ॥ ఏయమ్మముప్పుడా ♦ యేటనక్షరముల
నేర్చియుద్గ్రంధార్థ ♦ నిపుణయయ్యె
నేయమ్మకాశీపుఁ ♦ రీశువిశ్వేశునిం
దర్శించిభక్తిమై ♦ ధన్యయయ్యె
నేయమ్మతనతల్లి ♦ కెదురాడకెప్పుడు
మాతృసంప్రీతిగా ♦ మసలుకొనియె
నేయమ్మయనుదినం ♦ బీశ్వరప్రార్థనజేయక
వేరొండుఁ ♦ జేయకుండు

తే॥గీ॥ నేవధూమణిఫలమైన ♦ యీశ్వరార్ప
ణమ్ముసేయకభుజియింప ♦ సమ్మతింప
దానెమాయమ్మజానకీ ♦ నామధామ
తల్లియేఁగామకాంతామ ♦ తల్లియౌను

తే.గీ॥ తల్లికంటెవేరు ♦ దైవమ్ములేదని
యెల్లవాఁడుమాట ♦ యుల్లమలర
నట్టిగౌరవమున ♦ కర్పింతునీకృతి
జన్మసార్థకముగ ♦ జగతివెలయ॥

ప్రియపుత్త్రికను— క్రొవ్విడి శేష వేంకటకాశీపతి.

మాయావిలాస శతకము.

సీ॥ శ్రీదమై కలుష వి ♦ చ్ఛేదమై సంతతా
మోదమై నవరసా ♦ స్వాదమగుచు
నిత్యమై మునిజన ♦ స్తుత్యమై సుజన సం
భృత్యమై జ్ఞానహృ ♦ ద్భృత్యమగుచు
పారమై కవిజనా ♦ ధారమై విగత వి
చారమై యానంద ♦ పూరమగుచు
భాగ్యమై భక్త్యైక ♦ భోగ్యమై పరమవై
రాగ్యమై జపియింప ♦ యోగ్యమగుచుఁ
తే॥గీ॥ దనరు నీమాయ విలసన ♦ మనుదినంబు
సంస్మరించుటచే మన ♦ శ్శాంతి గలుగుఁ
గాన నాకట్టి భాగ్యంబుఁ ♦ గలుగఁజేయు
మఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 1.

సీ॥ భక్తరక్షక నీదు ♦ పదపద్మములనమ్మి
నిన్ను నేగురువుగా ♦ నెన్నిమనని
సద్గోష్ఠ సజ్జన ♦ సహవాసమునుజేసి
శాస్త్రాల సూచక ♦ తత్వంబనాఁగ
షడ్విధ హావక ఘల్ ♦ జాటుపద్యముల
విరచించితిని మున్ను ♦ వేనుకలర
నిప్పుడీశతకంబుఁ ♦ జెప్పియాంధ్రుల కప్పఁ
జెప్పనున్నాడనే ♦ గొప్పఁజెలుప

తే॥గీ॥ దీననాథప్రసన్న మూర్తైన ♦ జెలుపఁ గాదు
గనుక సద్గానిఁగృపతోడఁ ♦ బెనుపుమయ్య!
యయ్యలకు నెల్లనయ్యవై ♦ సత్యమయ్య!
యఖిల జనపోష! ప్రకటనామ ♦ మాయవిలాస!॥2

సీ॥ పూర్తిగాఁ బ్రవహించి ♦ పోవుచుండెడునది
నెదురుగా విడిజేత ♦ నీఁదునట్లు
దివినున్న చుక్కలం ♦ దేటిపాఱఁగఁజూచి
గణనముం జేయఁగాఁ ♦ గడఁగినట్లు
వారాసికావలఁ ♦ జేరి యారయుష్టను
దర్పంబుతోఁ జూడఁ ♦ దలఁచినట్లు
భూభాగమధ్యంబుఁ ♦ బోల్చెదనని లేచి
యూరూరుఁ జూడఁగాఁ ♦ గోరినట్లు

తే॥గీ॥ నీదుమాయా విలాసాబ్ధి ♦ నీఁదుకొఱకు
నష్టపడినాఁడఁ గలమును ♦ నాశ్రయించి
చేఱుకొను తావదెచటనో ♦ జెప్పనేర
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥ 3

సీ॥ భవదీయమహిమను ♦ వర్ణింపఁగాఁబూని
బ్రహ్మయేఁ మునుముట్టఁ ♦ బలుకలేఁడు
భవదీయకరుణను ♦ బ్రస్తుతింపఁగఁబోయి
శేషుఁడేచినకంటఁ ♦ జెప్పలేఁడు
భవదీయశక్తిని ♦ వ్రాయయత్నించిన
శారదకోర్వ్యయే ♦ సాగలేదు
భవదీయతత్త్వము ♦ స్పృకింప శ్రమఁగొన్న
వ్యాసమునిదృష్టి ♦ పడయలేదు

తే.గీ॥ కనుకనన్నెట్లువర్ణింపఁ ♦ గలుగువాఁడ?
శక్తియు నను లేకున్న ♦ సాహసంబె
మంచిదనుమాటనమ్మి ర ♦ చించుచుంటి
సకలజనపోష! ప్రకటనామా ♦ మాయావిలాస! ॥ 4

సీ॥ బాలురతోఁ గూడి ◆ బడికిఁ బోయెడు వేళఁ,
కాలువలో జారఁ ◆ గాచినావు
[illegible]రథము జూడఁ ◆ గోరిపోయిన వేళ
నగ్నిపైఁ బడఁబోవ ◆ నాపినావు
జ్వరములో సంధించి ◆ నరకి ముంగను వేళ
తిరిగి తెల్వినొసంగి ◆ తేల్చినావు
గుఱ్ఱముపై నుండి ◆ కూలియునాఁడు
తలపోవకుండఁగా ◆ నిలిపినావు

తే॥గీ॥ కాని నేనేమి నీకీయఁ ◆ బూనునైతి
జాగు సేసితిఁ గొంచు సం ◆ శయముఁ బడకు
శతకమర్పింతు నిదె కృత ◆ జ్ఞతను దెలుప
నఖిలజనపోష ! ప్రకటమా ◆ యావిలాస ! 5

సీ॥ ఉద్గ్రంథరచనలో • కోద్ధారమొనరింత
మనుకొన్న సాహితీ • ఘనత లేదు
పాఠశాలలనిడి • ప్రజఁదేల్ప మనుకొన్న
ద్రవ్యసంప్రాప్త సా • ధనము లేదు
నిమ్నజాత్యున్నతి • నెలకొల్పుదమటన్న
రాణింపఁదగిన ధై • ర్యమ్ము లేదు
పూర్వచారిత్రముల్ • బోధింతమనుకొన్నఁ
జక్కని వక్తృత్వ • శక్తి లేదు

తే॥గీ॥ పుణ్యభూములఁ జూడంగఁ • బోవుదమన
బడలికను నోర్వఁగా దేహ • బలము లేదు
కర్త! సృజియింప నేటికి • నిట్టివ్యర్థు
నఖిల జనపోష! ప్రకటమా • యావిలాస! 6

సీ॥ అణువులుగూడి బ్రహ్మాండమయ్యెనుగదా?
జలబిందువులుగదా? ♦ సంద్రమయ్యె?
దినకరకిరణముల్ ♦ తేజమయ్యెనుగదా?
వాయువేగద మన ♦ కాయువయ్యె?
నవకాశమేగదా? ♦ యాకాశమనసయ్యె
నెంచనీసైన్యముఁబ్ర ♦ పంచమయ్యె?
నిది నీమహాత్వంబ ♦ యింతకుఁబరుఁడవై
యంటి యంటకయుండె ♦ దంభ్రముబుధులు

తే॥గీ॥ యిటులనున్నది నీసృష్టి ♦ పుట్టకిటు
యెట్టిదిట్టరివో తెవ్వ ♦ రెన్నఁగలరు?
జనన మరణంబు తెలుఁగని ♦ సత్యరూప!
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥7

సీ॥ అడుసులోఁ బుట్టిన • యరవిందములకంత
పరిమళంబేలాగు • పరిఢవిల్లెఁ ?
కాకులు పెంచినఁ • గోకిలలకునట్టి
శ్రావ్యస్వరంబెట్లు • సంఘటిల్లె ?
నడవిలోఁ దిరిగెడి • హరిణసంతతికట్టి
యీక్షణంబుల శోభ • యెట్టులబ్బె ?
తనశుభ్ర మెఱుఁగని • పునుఁగుఁబిల్లులయందు
జవ్వాజి యేరీతి • సంభవించె ?

తే॥గీ॥ ననుచుఁదలఁచిన నీసృష్టి • ఘనత దెలియు!
నెంతకైనను దగుదువో • వింతకాఁడ!
యింతవాఁడవటంచు ని • న్నెఱుఁగఁ రెవ్వ
రఖిల జనపోష! ప్రకటమా • యావిలాస! ౮

సీ॥ గడ్డిపోచలఁదిని ♦ కమ్మనిపాలిచ్చు
నాలను నూళ్లలో ♦ నాదరించి
మాంసాశనమ్ముకై ♦ మనుజాలఁ జెగటార్చు
పులులను నడవుల ♦ నిలిపినాఁడ
వాకలంబులఁదిని ♦ యజమానిఁ గాపాడు
నేనుఁగులకు భూమి ♦ నెల్లనిచ్చి
పశుమలంబునుఁదిని ♦ పశువులఁగబళించు
మొసలుల నీటిలో ♦ ముంచినాఁడ

తే॥గీ॥ వహాపానీయాహాలన్నిద ♦ యాన్వితముగ
యటులఁగాకున్న మేమెన్ని ♦ యాపదలను
జెంది కుందుచునుందుమో ♦ చెప్పఁదరమె ?
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస ! 9

సీ॥ ఛాయాచరస్పృష్టినై • పుణ్యమున్ గనుఁగొని
మచ్చెలువలఁదంగ • నంతకంటె
జలచరస్పృష్టినై • శాల్యంబుఁగన్పట్టె
నతిచిత్రమిద్దియం • చోయటంచు
గగనచరస్పృష్టిఁ • గన్గొన్న నేదియం త
కంటె విచిత్రంపు • గణననొప్పె
నతిసూక్ష్మజీవము • లయ్యారె! యింకనెన్ని
యున్నవో, యెవ్వార • లెన్నిసూక్ష్మ

తే॥గీ॥ దర్శనీయయంత్రములఁదెచ్చి • దానినిజము
నిర్వచింపఁగఁగలవారు? • నిశ్చయముగఁ
బారములేదు నీస్పృష్టి • ప్రతిభఁదెల్ప
నఖిలజనపోష! ప్రకటమా • యావిలాస! 10

సీ॥ కుసుమంబుగ సుగంధ ♦ కుడఁదేనియలాని
యదిపట్టుగాఁగూర్చ ♦ నట్టిశక్తి
ఝూనెయ్యీనెను దెచ్చి ♦ యొగలో యుందము
మీఁజ నవిగూఁడుగాఁదల్లు ♦ నట్టిశక్తి
యొక్కొక్కగింజనే ♦ ముక్కునఁగొని తెచ్చి
చివరకెన్నియొ నిల్వఁ ♦ జేయుశక్తి
యొకకీటకము దెచ్చి ♦ యొకకొన్నినాళ్లకేఁ
జిత్రమ్ముగాఁ దేటిఁ ♦ జేయుశక్తి

తే॥గీ॥ ప్రేమనీఁగకుఁబిచుకకుఁ ♦ జీమలకును
దుమ్మెదలకీవె యొసఁగితో ♦ తోయజాక్ష !
సర్వశక్తుండనన నిది ♦ సాక్ష్యమౌర !
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 11

సీ॥ ఒక్కొక్క బొమ్మనే ◆ చక్కఁగాఁ దెఱమీఁద
నాడించి యాడించి ◆ యవలకనుపు
బొమ్మలాటకుఁబోలె ◆ నిమ్మహీయను తెఱ
మమ్ము బొమ్మలఁజేసి ◆ మాయయాఁట
నాడించుచున్నావు ◆ నేఁడొ రేపో యవ్లె
బంపింతువవలకు ◆ ఫలమదేమొ ?
యెవరి మెప్పింపనో? ◆ యేమిగడింపనో ?
యెందులకోయిది? ◆ యెఱుకగలుగ

తే॥గీ॥ యెన్ని జన్మలు మాకిటు ◆ లున్నవయ్య ?
తోలఁదగునయ్య? విశ్రాంతి ◆ యెప్పుడయ్య ?
యెందు నీసృష్టికేదియు ◆ నందదయ్య
యఖిలజనపోష ప్రకటమా ◆ యావిలాస! 12

సీ॥ పాయసమునుఁబోలిన ♦ పాయసముఁజేయునుగాని
వివిధరీతులఁగుడి ♦ పింపఁగలఁడె ?
చిలుకనుఁబోలినఁ ♦ జిలుకఁజేయునుగాని
యించుకనియుఁబలి ♦ కింపఁగలఁడె ?
పూవునుబోలినఁ ♦ బూవుఁజేయునుగాని
యింపైనఁదావిని ♦ నింపఁగలఁడె ?
పండ్లనుబోలినఁ ♦ బండ్లఁజేయునుగాని
మాధుర్యరసమందు ♦ మనుపఁగలఁడె ?

తే॥గీ॥ యెంతపనివాఁడుగానున్న ♦ నింతకన్న
మానవునిసృష్టిలో గొప్ప ♦ మహిమ తేమ
చూడ నీసృష్టికేదియు ♦ నీడుగాన
మఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 13

సీ॥ పాములఁబాదిన • భయమహానుమానింతో
నెమిలివాహినిబొట్ట • నిండఁదిను
తేలుఁగన్గొన్నద • ద్దల్లదుమొంతయో
మక్కుటంబులువాని • మెక్కఁగలవు
గంధమౌములమ్ముఁ • గరువనోరువలేము
భల్లూకములువానిఁ • బట్టిపీల్చు
నీఁగల్చువాలిన • నేవగింతుమమేము
బల్లులకవియెంతొ • ప్రాణపదము

తే॥గీ॥ భళిర ! నీవింతసృష్టిలో • పలనుగలుగు
చిత్రములనిన్నియని యెన్ని • చెప్పఁగలమొ ?
యొకటికన్నను మించెనిం • కొకటియహహ
యఖిలజనపోష!ప్రకటమా • యావిలాస ॥14

సీ॥ గమగమలాడెడి ♦ కమ్మనితావిని
దుంగకుఘూలమం ♦ దుంచినావు
గమగమలాడెడి ♦ కమ్మనితావిని
మాచిపత్రినిబైన ♦ గాచినావు
గమగమలాడెడి ♦ కమ్మనితావిని
పొగడకుఁబూవుల ♦ బొదివినావు
గమగమలాడెడి ♦ కమ్మనితావిని
మొలకగింజల ♦ కిచ్చినాఁడ

తే॥గీ॥ విటులఁబలుతావులందు నీ ♦ పటిమ దెలియ
బరిమళమ్మును రచియించి ♦ భాసురముగ
సృష్టివై చిత్ర్యమునుమాకుఁ ♦ జెప్పినాఁడ
వఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస ॥ 15

సీ॥ పృథుతరంగములగం ♦ భీరఘోషమొనర్చు
పరిలేనియామహా ♦ సాగరములు
చిత్రమాలతలచేఁ ♦ జెన్నొంది మిన్నందు
బ్రతిలేనియాంశుల ♦ పర్వతములు
తిమిరాపహారులై ♦ దిశలను దుదముట్టి
పురుషులేనట్టియా ♦ యుడుగణరుచులు
మేదినీకాంతకు ♦ మెఱుఁగుఁబెట్టినసంగ
రమ్యనానాసాంధ్య ♦ రాగములును

తే॥గీ॥ స్వప్రభావమ్మునేఁగదా ? ♦ నిర్ణయించుఁ
గడఁగి గ్రహియింప గ్రంథముల్ ♦ గంపెఁడేల ?
చాలదే ? సృష్టివైచిత్రి ♦ సరణియొకటి
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 16

సీ॥ ధరణిచలింపక ♦ భరియించి సర్వమ్ము
నోరిమినుంట కా ♦ ధారమేది ?
సూర్యచంద్రాదులు ♦ శోభాయమానులై
తమవిధి దీర్పనా ♦ ధారమేది ?
జలధులుప్పొంగి భూ ♦ చక్రమున్ముంపకఁ
దగురీతి నుంట కా ♦ ధారమేది ?
జలదముల్తగు పాటి ♦ జలమునే వర్షించి
తమపనిఁ జేయ నా ♦ ధారమేది ?

తే॥గీ॥ పవనుఁడును జావకుండును ♦ బవలుఁ జేయఁ
దమపనుల నిట్లుజఱుపనా ♦ ధారమేది ?
యందియె నీయాజ్ఞయన సత్య ♦ మగానుగాదె ?
యఖిలజనపోష ! ప్రకటమా ♦ యావిలాస! 17

సీ॥ సకలజాతుల వృక్ష ♦ చయముతోఁ గూడిన
బహులోన్నతములైన ♦ పర్వతములు
స్వచ్ఛమై తీయని ♦ జలముతోఁ బ్రవహించు
జీవనపాత్రులౌ ♦ జీవనదులు
రత్నాకరత్వములస ♦ రాజిల్లుచుండెడు
నతివిశాలములౌ జ ♦ లాశయములు
నాశ్చర్యకరములై ♦ యతి భీకరంబులై
బహుసంపదలుగాన ♦ పడెడుగనులు

తే॥గీ॥ బ్రజల యుపయోగమును నెంచి ♦ ప్రబలశక్తి
నీవు సృజియించినవికాదె? ♦ దేవదేవ!
యటులఁగాకున్న నెవని ♦ మాహాత్మ్యమిద్ది?
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! 18

సీ॥ వడగండ్లఁ బిడుగుల ♦ వర్షబిందువులను
నొకమేఘమందె నీ ♦ వుంచినావు!
స్వాదుజలంబును ♦ చౌకయానీటిని
నొకపాలఁబండె నీ ♦ వుంచినావు!
పవడంపుఁ దీవను ♦ బసిరించు నాఁచను
నొకనీటిఘ్ఘందె నీ ♦ వుంచినావు!
జగిమించురతనాల ♦ బిగినించుతాలను
నొకగనియందె నీ ♦ వుంచినావు
తే॥గీ॥ ఔర నీసృష్టినైచిత్ర్యరి ♦ మరియవరయ
బౌర మనుజదిలేక య ♦ పారమయ్యె
గణన సేయశక్యమై ♦ కానుపించె
నఖిల జనపోష! పరికటమా ♦ మాయావిలాస 19

సీ॥ నెమలిఁజూచుటకెంతొ ♦ వింతుగాఁగనుపించుఁ
గూఁతసుఖములేదు ♦ కొంచెమైనఁ
గోకిలఁ జూడగాఁ ♦ గాకిలాగగపడు
మధురస్వరంబుచే ♦ మనసుఁదేల్చుఁ
జిలుక జూచుటకునుఁ ♦ జిత్రమ్ముగానుండుఁ
బలుకులు శ్రావ్యమై ♦ బరఁగుచుండుఁ
గంటికి నొకరీతిఁ ♦ గనుపడ్డగోర్వంకఁ
మనుజుల భాతిని ♦ మాటలాడు

తే॥గీ॥ నహహా! నీసృష్టి యందలి ♦ యంతరువుల
నెంచిచూఁడగఁ దరమె ? మా ♦ కించుకైన
నిన్నదిని నట్టిదానినేఁ ♦ దిన్నజాల
మఖిల జనపోష! ప్రకట మా ♦ యావిలాస 20

సీ॥ క్షీరనీరంబుల ♦ వేరుఁజేసెడుశక్తి
కలహంసములకెట్లు ♦ కలిగెనయ్య?
క్రూరసర్పములఁ ♦ గోరితినెడు శక్తి
గారుడంబులకెట్లు ♦ కలిగెనయ్య?
నిద్దురఁబోవంగఁ ♦ బ్రొద్దుఁదెల్పెడి శక్తి
కుక్కుటంబులకెట్లు ♦ చిక్కెనయ్య?
రణభూములకునేగ ♦ రాయబారపు శక్తి
పావురంబులకెట్లు ♦ పరఁగెనయ్య?

తే॥గీ॥ యిన్ని శక్తులునీయందె ♦ యిమిడియుంట
నిన్నిశక్తుల నిన్నిఁటి ♦ కిచ్చినావు
కాక యుండిన నెవ్వారు ♦ గలుప నేర్తు
రఖిల జన పోష! ప్రకటమా ♦ యావిలాస॥ 21

సీ॥ రక్తమంబలరంగ ♦ రహించు గురువెంద
ఫ్రాసకా మచ్చను (♦ బొడిచినావు
స్వచ్ఛమైవిలసిల్లు (♦ బారిజాతపు(బూవు
గొట్టమ్మునకు రంగు (♦ బెట్టినావు
ధావళ్య సంపద (♦ దగనీదు బాతుల
ముక్కు లకు బసిమిని (♦ బూసినావు
సకలుషంబుప నుండు ♦ బకపక్షులకంత
వెల్లనౌరంగును ♦ వేసినావు
తే॥గీ॥ ఎండవానల కీనుమంత ♦ యేనిచెడక
యుండురీతిని జక్క(గా ♦ నుండుపటుల
మంచిపనివాడవే? భళీ ♦ యెంచిచూడ
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 22

సీ॥ ప్రహ్లాదుఁడనిపట్టి ♦ పల్కులనాలించి
కంబంబులోనుండి ♦ కదలినావు
అలమృకండతనూజు ♦ నాక్రోశమాలించి
లింగంబులోన్నుండి ♦ లేచినావు
కరిరాజు కుయ్యిడఁగా ♦ దానిఁజెవిఁబెట్టి
వైకుంఠమందుండి ♦ వచ్చినావు
ధృవుఁడుసేసినమహా ♦ ద్భుత తపస్సునుమెచ్చి
నిజరూపముంజూపి ♦ నిలిచినావు

తే॥గీ॥ ఎవరినమ్మక మెట్టిదో ♦ యెఱుఁగుదీవ
యెవరి నేరీతి నేవేళ ♦ నెట్లుగావ
వలెనో సర్వముఁదెలిసిన ♦ వాఁడవీవ
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 23

సీ॥ ఒక్కపుష్పమ్ముతో ♦ నొప్పుచుండుననంటి
కాయలఁబెక్కింటిఁ ♦ గలిఁగియుంట
బహుపుష్పములతోడ ♦ భాసిల్లు నామల్లె
కాయనొక్కటి నైనఁ ♦ గాయకుంట
పుష్పమొక్కటియైనఁ ♦ బూయకమారేడు
కడువిస్తరమ్ముగాఁ ♦ గాయుచుంట
పూవులఁగాయలఁ ♦ బొల్పెఱుంగనియిక్షు
దండమీరసమిచ్చి ♦ తనుపుచుంటఁ

తే॥గీ॥ గాంచ నీసృష్టి చిత్రముల్ ♦ గావె? దేవ!
యిట్టి వెన్నెన్నొ చేసితి ♦ వెన్నఁదరమె?
నీదయాదృష్టి నొక్కింత ♦ నిలుపకున్న
నఖిల జనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 24

సీ॥ వేడ్కనొసంగెడి ♦ చూపుల యందమ్ముఁ
హరిణనేత్రంబులఁ ♦ బఱపినాఁడ
వబ్బురంబౌకాను, ♦ నందమ్ము చందమ్ము
సింహమధ్యంబుచఁ ♦ జేసినాఁడ
వయ్యారెయనిపించు ♦ నద్భుత గమనమ్ము
నంచలలో రచి ♦ యించినావు
శాత్రివ్యతిరంబైన ♦ స్వభాగ్యమంతయుఁ
గలకంఠములయందు ♦ నిలిపినాఁడ

తే॥గీ॥ విన్నిలక్షణముల నొక్క ♦ యింతియందె
నిలిపితందందు నీయొక్క ♦ నేర్పుఁదెలుపఁ
జాలుదీవెంత కేనిఁ గృ ♦ పాలవాల!
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥25

సీ॥ అంతలోఁగాపింతు ♦ నతితీక్ష్ణమగునెండ
నంతలో వడగండ్ల ♦ నంపనేర్తు
నంతలోఁజేయింతు ♦ ననిలబంధమ్మును
నంతలో సుడిగాలి ♦ నంపనేర్తు
నంతలోఁగురిపింతు ♦ నంబుదోదకముల
నంతలోఁ బిడుగుల ♦ నంపనేర్తు
నంతలో భూకంప ♦ మందఁజేయించెద
నంతలో విశ్రాంతి ♦ నందఁజేతు

తే॥గీ॥ నీవుకాలస్వరూపి వౌ ♦ దైవమాట
నీదుపరిపాలనకు నష్టు ♦ లేదుగనుక
సత్యపథవర్తి ! విమల వి ♦ శాలకీర్తి ! !
యఖిల జనపోష ! ప్రకటమా యావిలాస!॥26

సీ॥ ఉపనిషద్ధేనువు ♦ నూహించి కృష్ణాఖ్యఁ
దగనొప్ప గొల్లండు ♦ డుఁరఁబిదికి
యర్జున వత్సంబు ♦ నతితృప్తిఁగాఁజేసి
యామీఁదిలోకహి ♦ తార్థమతిని
గీతామహానామ ♦ పూతసత్పాత్రను
నింపివేంచేసె న ♦ గ్ణింపరాని
క్షీరముల్ గలనందు ♦ చేసె గ్రోలిఁయంత
భవరోగముల్ బటా ♦ పంచలగును
తే॥గీ॥ సట్టిసదుపాయముండియు ♦ నరయలేక
నీరసగ్రంథములఁజూచి ♦ నిరుపమ మగుఁ
గాలమెల్లను వృథగాఁగఁ ♦ గడపుచుంటి
మఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 27

సీ॥ మతకర్తలెల్ల నీ ♦ మహిమఁ దెల్పనెకదా ?
మతములస్థాపించి ♦ మాన్యులైరి
కవివరులెల్ల నీ ♦ ఘనతఁ దెల్పనెకదా ?
కబ్బంబులల్లిని ♦ ష్కవితులైరి
గాయకులెల్ల నీ ♦ కథలఁ దెల్పనెకదా ?
వీణాదులను బూని ♦ వేడ్కఁ గొనిరి
నటకులందఱును నీ ♦ నటనఁ దెల్పనెకదా ?
తద్రూపములఁ దాల్చి ♦ ధన్యులైరి

తే॥గీ॥ యందునేనెవ్వరినిఁబోల ♦ నెంచిచూడ
నెట్లుతరియింతు సత్సుఖం ♦ బెట్లుకాంతు
నేదిమార్గంబు తెల్పవే ? ♦ యిoకనైన
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస ! 28

సీ॥ వేదస్వరూపివి ♦ వేదాంత వేత్తవు
వేదవేద్యుండవు ♦ వేదపరుఁడ
వాద్యంతశూన్యుండ ♦ వప్రమేయుండవు
నానందమయుఁడవు ♦ నవ్యయుఁడవు
నార్తరక్షకుఁడవు ♦ నతిదయాళుండవు
సర్వసంవ్యాపివి ♦ సత్యరతుఁడ
వఖిలసంద్రష్టవు ♦ నఖిలనిర్ణేతవు
నఖిలసంభోక్తవు ♦ నఖిలహర్త
తే॥గీ॥ వన్నిఁటికిఁ గర్తవీవవై ♦ యలరుచున్న
నిన్నుఁగాంచెడి భాగ్య మిం ♦ దెన్నఁడైన
లభ్యమగునయ్యనాకుఁ గ ♦ ల్యాణమొప్ప
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 29

సీ॥ యంత్రమ్మునెందేని ♦ సరసినంతనెదాని
నిర్మాణచాతురి ♦ నివ్వెఱనిడు
సట్టియంత్రమ్ముల ♦ నవలీలనడిపింప
నిర్మింపనధికమా ♦ నేర్పుఁగలుగు
మానవయంత్రముల్ ♦ వేనవేల్ సృజియించి
మహిత జగమ్మున ♦ మనుచుచుండు
నొకటిఁబోలినదొక ♦ టుండియుండదు చూడ
నన్నియునన్నియై ♦ యలరుచుండు

తే॥గీ॥ నారసీచెద్దిములనెన్న ♦ నేరెవరము ?
యింతకన్నను జిత్రమిం ♦ కేది తెలియ
సుగుణనికురుంబ ! రమణీయ ♦ శోభనాంగ !
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస ॥30

సీ॥ బహుళకరదీప్తుఁడై • భానుఁడెంతయును నీ
తేజోవిశేషమే • తెలుపుచుండఁ
బలుమొగంబులతోడఁ • బావకుఁడిదె నీదు
పావనత్వంబునే • బలుకుచుండ
బరిపరివిధముల • వాహినులెల్ల నీ
జీవప్రదత్వమే • జెప్పుచుండఁ
జల్లచల్లఁగవచ్చు • పిల్లగాడ్పులునీదు
ప్రేమాతిశయమునే • వెల్లడించ
తే॥గీ॥ వివిధవృక్షలతాదుల • వెలుఁగు గిరులు
మించినీయున్నతినె ప్రద • ర్శించుచుండఁ
బరగవార్ధులు నీకీర్తిఁ • బాడుచుండ
నఖిలజనపోష! ప్రకటమా • యావిలాస ॥ 31

సీ॥ మకరందములఁ గ్రోలి ♦ మధుకర నికరముల్
భవదీయ మహిమ మే ♦ పాడుచుండఁ
ఫలములఁ దవిఁజూచి ♦ చిలుకలగుంపులు
వదవడి నినుఁగూర్చి ♦ వలుకుచుండ
నలరులన్ మెసవి కో ♦ కిల సమూహమ్ములు
నీటుగా నీకీర్తిఁ ♦ జాటుచుండఁ
బచ్చికలను మేసి ♦ పశుసమూహంబులు
నీపైననే దృష్టి ♦ నిలుపుచుండఁ

తే॥గీ॥ పంచభక్ష్యంబులను మెక్కి ♦ బాయసములఁ
గుడుచుచుండి కృతజ్ఞత ♦ విడిచివైచి
నిన్నుఁ దలపెట్టఁగాలేక ♦ యున్నవార
మఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 32

సీ॥ అక్షరం బెఱుఁగని ♦ పక్షిజాలం బెల్ల
నుదయాస్తమయముల ♦ నొక్కరీతి
భవదుదారతఁ గనుఁ ♦ బ్రస్తుతింపుచునుండఁ
గా దన్న నారీతిఁ ♦ గలకలంబు
జేయంగఁ బనియేమి ♦ చిత్రమయ్యెడు నీదు
సృష్టినై పుణ్యమ్ముఁ ♦ జెప్పఁగలమొ ?
యక్షరం బెఱిఁగియు ♦ నక్కటా గొంతెత్తి
ప్రార్థింపలేను మా ♦ పాపమేమొ
తే॥గీ॥ అహములెన్ని యొవ్యర్థమై ♦ యఱుఁగుచుండె
మరణదేవత వెన్నంటి ♦ మసఁగుచుండె
విషయవాంఛలు మముఁ బట్టి ♦ విడువవయ్యె
నఖిలజనపోష ! ప్రకటమా ♦ యావిలాస॥ 33

సీ॥ ఏవాఁడు పూలలోఁ * దావిని నిల్పెనాఁ
డెవ్వాఁడు ఫలముల * కిచ్చెరసము
నేవాఁడు రతనాల * కిడెను సత్కాంతుల
నెవ్వాఁడు నదులకుఁ * ద్రోవఁజూపె
నేవాఁడు బంగారు * నిచ్చి గనులఁదాచె
నెవ్వాఁడు జలధార్ల * నేర్పరించె?
నేవాఁడు కొండల * నెత్తుగాఁబోయించె
నెవ్వాఁడు సెలయేళ్ళఁ * గ్రొవ్వినాఁడొ

తే॥గీ॥ అనుచు యోచింప నీ ప్రభా * వంబెయగుట
తెల్లముగఁగాదె యేలాటి * యుల్లమునకు?
నిరతిశయ సూనసముదాయ * నిగమగేయ
యఖిలజనపోష! ప్రకటమా * యావిలాస! 34

సీ॥ జామపండు భుజింప ♦ శకలమ్ములనుజేయు
నందు గులాబీరం ♦ గమరియుండె
దాడిమముపైఁగొంత ♦ తెలఁపుబాజుగఁజూడ
నవికెంపు లాయను ♦ నలరుచుండె
సంజూరఫలమును ♦ నారగింపగవిప్ప
పద్మరేఖచ్ఛాయ ♦ ప్రబలియుండె
బుచ్చపండును దాహ ♦ మునుదీర్పఁ జీరంగఁ
దడికుంకుమమొయను ♦ దనరుచుండె

తే॥గీ॥ నీటఁగడిగినఁబోనట్టి ♦ గాటమైన
రంగు నేరీతిఁబంపితి ♦ రంధ్రమొకట
కానరాదుర నా తండ్రి! ♦ గనుసువాఁడ!
యఖిలజనపోష! ప్రకటమా ♦ మాయావిలాస॥35

సీ॥ గర్భగోళంబున ♦ దుర్భరంబగు బిడ్డ
నసపాయముగ నెట్లు ♦ పెనిచెదయ్య?
వానికాహారాది ♦ బహువిధపదార్థముల్.
పనిగొనియెందుండి ♦ పంపెదయ్య?
పరిమాణకాలమ్ము ♦ వచ్చినయంతనే
భూలోకమునకెట్లు ♦ తోలెదయ్య?
తరుణమేతల్లి ♦ స్తనములలోఁ బాలఁ
జేపూరగానెట్లు ♦ చేసెదయ్య?
తే॥గీ॥ యహహ నీశక్తి బ్రహ్మాదు ♦ లైనఁగాని
తెలిసికొనఁజాల రన్ననా ♦ వలనవౌనె?
విమలగుణభూష! కమనీయ ♦ వివిధవేష!
యఖిలజనపోష! ప్రకటమా ♦ మావిలాస!॥ 36

సీ॥ ఆత్మోపయోగమై ♦ నట్టియాలకుఁదగు
నాహారమియ్యఁగా ♦ నైతినేమొ
యాకలిఁగొనినట్టి ♦ యతిథులఁబొడఁగాంచి
ప్రీతి నన్నమునిడ ♦ నైతినేమొ
తల్లిదండ్రులనుచుఁ ♦ దలఁపకఁదులువనై
యపుడప్డుమాఱుమా ♦ ట్లంటినేమొ
యజ్ఞానదశనున్న ♦ యట్టిబిడ్డలఁబట్టి,
కంటగింపుచుఁగొట్టి ♦ యుంటినేమొ
తే॥గీ॥ యేమిచెప్పుదు? లోపంబు ♦ లిట్టివెన్ని?
లెక్కసేయఁగ నిజముగాఁ ♦ బెక్కులుండుఁ
గరుణఁజూచిన యవియన్ని ♦ కడకుఁబోవు
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥37

సీ॥ భక్తులనెప్పుడైనఁ ♦ బరిభవించితినేమొ
యాఘోరపాపమ్ము ♦ నంటనీకు
గురువులనెప్పుడైనఁ ♦ బరిహసించితినేమొ
యాఘోరపాపమ్ము ♦ నంటనీకు
సాధులకెప్పుడైన ♦ బాధఁజేసితినేమొ!
యాఘోరపాపమ్ము ♦ నంటనీకు
దీనులనెప్పుడైనఁ ♦ దిట్టికొట్టితినేమొ
యాఘోరపాపమ్ము ♦ నంటనీకు
తే॥గీ॥ యెఱిఁగి యెఱుఁగనిదోషంబ ♦ లెన్ని చేసి
యున్నవాఁడనో పరమేశ! ♦ యెన్నఁగలనె?
యన్నిఁటికి నీదెభారమో ♦ యయ్యవినవె?
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 38

సీ॥ మోక్షంబుఁ బొందుటకునై ♦ మించినవిత్తమ్ము
నేయాచకునకైన ♦ నిడితినేమొ
చేసినధర్మమ్ముఁ ♦ జెప్పినల్వురిలోన
నాత్మస్తవంపుమాట ♦ లంటినేమొ
యితరులేమనినన్ను ♦ నెంతురోయనుభీతి
నంతరాత్మకుఁబ్రతి ♦ యాడితేమొ
యాశ్రమయుక్తమై ♦ నట్టిధర్మమ్ముల
ననుకూలగతిఁజేయ ♦ నైతినేమొ
తే॥గీ॥ నిశ్చయింపఁగఁ జాలనో ♦ నిర్వికార!
యన్నిఁటికినీవె భారమ్మ ♦ టంటినయ్య!
యన్యదైవమ్ములనువేడ ♦ నెఱుఁగనయ్య!
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥39

సీ॥ సద్వంశజాతుండఁ ♦ జదువునేర్చినవాడ
నాస్తిగల్గినవాఁడ ♦ నంచుగాని
పదుగురు గలవాఁడ ♦ బలము గల్గినవాఁడ
సతియుక్తి పరుఁడనే ♦ ననుచుఁగాని
పాడంగఁ గలవాఁడ ♦ బహు ధర్మరుడను
యనుభవ నీయుండ ♦ ననుచుఁగాని
ఘన సౌఖ్యపరుఁడను ♦ గరుణాన్వితుండను
యనుభవ నీయుండ ♦ ననుచుఁగాని
తే॥ గీ॥ గర్వమును జెందినానేమొ ♦ కలుషమతిని
నట్టితప్పుల సైరింపు ♦ మయ్యనాదు
చిత్తవృత్తులఁ జక్కంగఁ ♦ జేయుమయ్య!
యఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస! ॥40

సీ॥ ఎవరి కేదైన నే ♦ నిచ్చెదనని చెప్పి
యా మాట నిల్పుకో ♦ నైతినేమొ
యెవరి పై నైన నే ♦ నీర్ష్యాపరుండనై
చాడీలనుం బల్కి ♦ నాఁడనేమొ
యెవరి సంపదకైన ♦ నే వగయుచుచుఁ గంటఁ
దడిగాఁగ దుఃఖంబుఁ ♦ బడితినేమొ
యే సాధ్వినైన నే ♦ నెఱుఁగక కామినై
యపరాధ వాక్యము ♦ లంటినేమొ

తే॥గీ॥ చెప్పఁజాలను సర్వేశ ♦ చిత్తగింపు
మన్నిఁటికినీదె భారమ్మ ♦ టంచు శరణుఁ
జొచ్చినాఁడను బ్రోవవే ♦ సుస్థిరముగ
నఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥41

సీ॥ ఆపదవేళల • యందు మ్రొక్కులమ్రొక్కి
యవిదాటఁ జెల్లింప • నైతినేమొ
కష్టముల్ ప్రాప్తింపఁ • గాసహింపకనిన్ను
వేడితూలఁగనాఁడి • నాఁడనేమొ
భగవన్నిరసనంపుఁ • బల్కులవినినప్పు
డదికూడదనియన • నైతినేమొ
భవదీయగీతముల్ • భక్తులుపాడంగ
నతిశ్రద్ధతోవిన • నైతినేమొ
తే॥గీ॥ కటకటా ! యిట్టిలోపముల్ • గంపెడంత
ధర్మసూక్ష్మమ్ముసంగల • మర్మమెఱుఁగ
నీవుదయఁజూడకున్నచో • నిలువఁగలనె?
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస! ॥42

సీ॥ నాపాపచయమును ♦ బాపినప్పుడుగదా?
పతితపావనుఁడన్న ♦ బలుకుఁజెల్లు
నావంటివారికి ♦ ద్రోవఁజూపినఁగదా
కరుణామయుండన్న ♦ ఘనతనిలుచు
నాదుర్గుణంబుల ♦ నరసిమాన్పినఁగదా?
లోకగురుఁడనుట ♦ మూఢిపమును
నాలోటుపాటులఁ ♦ బాలించినంగదా?
సర్వరక్షకుఁడన్న ♦ శబ్దమొప్పు
తే॥గీ॥ నటులఁగాకున్న నివిచెల్ల ♦ వనుచు నీకు
జాటెదనుజుమ్మివినుముని ♦ స్సంశయముగ
నారక్షుండను లోకంబు ♦ లునుకఁజేతు
నఖిలజనపోష! ప్రకటమాయావిలాస!॥43

సీ॥ అన్యమతస్థుల ♦ నపహాస్యముం జేసి
నట్టిసల్పిన కీర ♦ నైతి నేమొ
యన్యదేవతలను ♦ నాక్షేపణముఁ జేసి
నట్టితప్పున కీర ♦ నైతి నేమొ
యన్యజాతీయుల ♦ నాదరించుటకూడ
దనెడి లోటును కీర ♦ నైతి నేమొ
యన్యదేశీయుల ♦ ఘాటోపముం గాంచి
నపుడసూయాబుద్ధి ♦ నైతి నేమొ
తే॥గీ॥ విన్నవింపంగజాలను ♦ విశదమొప్పఁ
బట్టియున్నాను నిజము నీ ♦ పాదయుగ్మ
మేమిచేసిన యిష్టమే ♦ యెదురవల్క
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥44

సీ॥ కండకావరమునఁ ♦ గామాదులం గెల్వ
గానేక తిరిగితిఁ ♦ గాంభీర్యమొందఁది
నిపుడు నీ దయచేత ♦ నించుక మేల్కాంచి
తెలివితో గతమును ♦ దెలిసియకట !
పాపినై తినటంచుఁ ♦ బలుమాఱు చింతించి
శరణాగతత్రాణ ♦ పరుఁడవైన
నీకాళ్ళఁబడినాఁడ ♦ నాకేమి భయమింక
భయముఁ గెల్చితినని ♦ పలుకవచ్చు
తే॥గీ॥ గోటలోఁ బాగవేసితి ♦ లోటులేదు
యిట్టి సద్బుద్ధినొసఁగిన ♦ యట్టినీదు
ఋణముఁదీర్పంగఁజాలనో ♦ ప్రణవమూర్తి
యఖిలజనపోష ! ప్రకటమా♦యావిలాస ! ॥

సీ॥ బంగరుఁగొనువాఁడు • భాగ్యయుఁడపిడి
దాయిప్పె దానిని • రాచిరాచి
యా గీటు తేటను • నారసి యామీఁద
వన్నె నిరూపించి • యున్నవెలనుఁ
దెల్పినట్టులసీవు • దేల్చెదు భక్తులఁ
దొలుత నాపదలనుఁ • గలుగజేసిఁ
వాని నిరోధించు • పట్లఁ బరీక్షించి
వారివన్నెకుఁదగు • పదమునిచ్చుచు
తే॥గీ॥ నహహా! యాగుట్టుమట్లు మే • మరయలేక
శోకమగ్నులమగుదుము • సుఖముపోవ,
నేది యేలవిధించెదో • యెఱుఁగఁగలమె?
యఖిలజనపోష!ప్రకటమా•యావిలాస!॥46

సీ. ధనమున్న నేమి? త ◆ ద్ధనములోఁ గొంతైన
నెంచి విద్వాంసుల ◆ కియ్యకున్న
బలమున్న నేమి? త ◆ ద్బలములోఁ లవమైన
సుజనరక్షణమందుఁ ◆ జూపకున్న
మతియున్న నేమి? త ◆ న్మతియందుఁ గొంతైన
నీతివర్తనమందు ◆ నిలుపకున్నఁ
గలలున్న నేమి? త ◆ త్కలలలో నావంతఁ
దెలివిహీనులకుఁ దాఁ ◆ దెలుపకున్న
తే.గీ. వ్యర్థమౌఁ గాక యివియెల్ల ◆ సార్థమౌనె?
బీజరాశినిఁ బేలకుఁ ◆ బెట్టినటుల
భవ్యచారిత్ర! భవలతా ◆ వరలవిత్ర!
యఖిలజనపోష! ప్రకటమా ◆ యావిలాస! 47

సీ॥ ఏనాటికైన సమా ♦ హిందు దేశీయులు
విద్యాప్రవీణులై ♦ వెలయఁగలరె?
యేనాటికైన సమా ♦ హిందు దేశీయులు
మిత్రత్వబుద్ధితో ♦ మెలఁగఁగలరె?
యేనాటికైన సమా ♦ హిందు దేశీయులు
సంఘలోపమ్ములఁ ♦ జంపఁగలరె?
యేనాటికైన సమా ♦ హిందు దేశీయులు
కులహీనులను మేలు ♦ కొలుపఁగలరె?

తే॥గీ॥ యెప్పటికినైన సమావార ♦ లింగిలీషు
వారివలెఁ గలోనియల్ ♦ వంటిరాజ్య
పదవిఁ బొందఁగఁగలరె? యో ♦ పరమపురుష!
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥48

సీ॥ నాజన్మదేశమ్ము ♦ నామాతృభూమిది
నాప్రాణపదమైనను, ♦ నాకుఁదల్లి
నాకుగౌరవనీయ ♦ నాకుఁబోషకురాలు
నాకష్టసుఖముల ♦ సరియుఁదోడు
నాయదృష్టపుఁబ్రోవు ♦ నాభాగ్యదేవత
నాముఖ్యబాంధవి ♦ నాకునెలవు
నాజీవితాధార ♦ నాపుణ్యముల పంట
నాదునిక్షేపంబు ♦ నాకుఁబ్రాపు
తే॥గీ॥ అనుచునొకపరియైనను ♦ మనమునందు
నునిచిసేవింపనేరని ♦ మనుజజన్మ
జన్మమనుచును నెన్నఁగాఁ ♦ జనునె దేవ?
యఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస! 49

సీ॥ ఐకమత్యవిహీను • లైనట్టియాంధ్రులు
యేకాభిమతులౌట • యెప్పుడయ్య?
యేకాభిమతులౌచు • లోకానుకూలమౌ
గొప్పవిద్యలనేర్చు • టెప్పుడయ్య?
గొప్పవిద్యలనేర్చు • టెప్పుడో యనకన
హీనధనముగూర్చు • టెప్పుడయ్య?
ఆయహీనధనము • ననదలరక్షింప
మెప్పొందవెచ్చించు • టెప్పుడయ్య?
తే॥గీ॥ మెప్పుఁబొందఁగ వెచ్చించి • మిగతవారి
యెన్నికకుఁబాత్రులౌటది • యెప్పుడయ్య?
చయ్యనందెల్పుఁగదవెమా • యయ్యనాకు
నఖిలజనపోష! ప్రకటమా•యావిలాస!॥50

సీ॥ మన శిల్పవిద్యలు ♦ ఘనతఁ జెందుట యెట్లు
తన్మార్గ మెట్లని ♦ తలఁచువారు
మన దేశ భాషలు ♦ మఱియు వర్ధిలు టెట్లు
తన్మార్గ మెట్లని ♦ తలఁచువారు
మన మత ధర్మముల్ ♦ మన్నింపఁ బడు టెట్లు
తన్మార్గ మెట్లని ♦ తలఁచువారు
మన కృషి పద్ధతుల్ ♦ విన్నతి కెక్కు టయెట్లు
తన్మార్గ మెట్లని ♦ తలఁచువారు
తే॥గీ॥ ఊరి కొక్కరున్న మా దేశ ♦ ముండ దిట్లు
తత్త్వ ముచిత కృత్యంబులు ♦ దక్షణంబు
జక్కనై యుండి యుండును ♦ శాశ్వతముగ
నఖిలజనపోష! ప్రకట మా ♦ యావిలాస! ॥51

సీ॥ ఆంధ్ర జనులలోన • నైకమత్యముగూర్చి
విద్యాభివృద్ధులు • వెలయునటుల
యాంధ్రజనులలోన • నౌదార్య మొనగూర్చి
దానధర్మాదులు • దనరునటుల
యాంధ్ర జనులలోని • యనుమానములఁబాపి
యితర సీమలకుఁ వా • రేగునటుల
యాంధ్ర జనులలోని • యజ్ఞానముల ద్రోసి
జాతి వైరంబులు • సమయునటుల
తే.గీ॥ నీ దయాదృష్టి బరపిన • నిర్వహింపఁ
బహువిధము గానఁ దచ్ఛక్తి • ప్రబలఁజేసి
యుద్ధరింపుము లోక ప్ర • సిద్ధిగాఁగ
సకలజనపోష! ప్రకట మా • యావిలాస! 52

సీ॥ పారితోషిక సంఘ ♦ పద్ధతుల్ గ్రహియించి
మేలౌ పరీక్షల ♦ దేలవలయుఁ
సరస బ్రహ్మసంగ ♦ సౌఖ్యంబు నొసగూర్చు
సంగీత విద్యల ♦ జదువలయుఁ
దమ జాతి లోపముల్ ♦ దామె నిర్దేశించి
సభలలో దృఢముగాఁ ♦ జాటవలయుఁ
వ్యర్థ కాలక్షేప ♦ వాదముల్ విడనాడి
తెలివిమై బనుల వ ♦ ర్తింపవలయుఁ
తే॥గీ॥ దరుణు లీరీతి యభివృద్ధి ♦ కరములైన
మార్గములఁ ద్రొక్కి తమదేశ ♦ మాతఘనతఁ
బెంపు నొందింప వేగ నీ ♦ వింపుమయ్య
యఖిలజనపోష! ప్రకటమా ♦ మాయావిలాస! ॥53

సీ॥ ధనకాంక్షులుఁ బోక ♦ ధర్మ స్వరూపులై
యసదృశు లైనఁ బీ ♦ ఠాధిపతులు
వాక్శౌర్యమునఁ గాక ♦ వర్తనా శూరులై
ధీరులై నట్టి సం ♦ స్కారపరులు
వ్యర్థ వ్రయము లేక ♦ వరదాన శీలురై
ప్రజలఁ బాలించు స ♦ త్ప్రవవరులు
గర్వాన కెడమీక ♦ ఘన శాంతచిత్తులై
ధర్మముల్ దెల్పు వి ♦ ద్యాధిపులును
తే॥గీ॥ మాతృ దేశాభివృద్ధినే ♦ మదినిబూని
పాటుపడ కున్న దేశమే ♦ పగిది వృద్ధిఁ
జెందఁగలదయ్య సచ్చిదా ♦ నందమూర్తి
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥54

సీ॥ అధికారి పక్షంబు ♦ నందసూయాబుద్ధిఁ
బాంబు వేయుట దేశ ♦ భక్తిగాదు
భాగ్యవంతుల సొత్తు ♦ బలిమి దొంగిలఁ రివా
ల్వరులఁ గాల్చుట దేశ ♦ భక్తిగాదు
ప్రతినిధుల్ వచ్చు రైల్ ♦ బండ్లను గనిపెట్టి
బద్దె లాగుట దేశ ♦ భక్తిగాదు
యిండియా దొరలకు ♦ మందెమ్మఁ గవరులఁ
బంపుచుండుట దేశ ♦ భక్తిగాదు
తే॥గీ॥ గురువులనుధిక్కరింపుచుఁ♦దిరుఁగబడుట
వృథా నైపమ్యములను జే ♦ వాట్లఁదినుట
దేశభక్తికిఁ జిహ్నలే? ♦ దేవ దేవ!
యఖిలజనపోష ప్రకటమా♦యావిలాస!॥55

సీ॥ ధనమున్వ్యర్థముఁజేసి ♦ తగవులాడెడుపట్ల
శాంతినొందించుదే ♦ శాభిమాని
యన్నవస్త్రములకై ♦ యల్లాడుబీదల
కాధారపడును దే ♦ శాభిమాని
తనదేశభాషలఁ ♦ దద్దయుఁబ్రీతితో
నభివృద్ధిఁజేయుదే ♦ శాభిమాని
తనమతాచారప ♦ ద్ధతులందువర్తించి
జనులనునడుపుదే ♦ శాభిమాని
తే.గీ. పరఁగిసత్త్వప్రౌదానముల్ ♦ ప్రబలఁజేయు
సమయమైనప్పుడెల్లదే ♦ శాభిమాని
మాతృదేశాభివృద్ధినే ♦ మదినిఁబూని
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥56

సీ॥ తన్నొరుల్ నిందింపఁ • దలయొగ్గిచనుగాని
కయ్యానకెన్నఁడుఁ • గాలుఁద్రవ్వఁ
డెవ్వాను లేమన్న • నిట్లనేయనుఁగాని
మాఱుమాటలాడుచుఁ • దిరుగఁబడఁడు
ప్రతికక్షులెవ్వైనఁ • బరిహాసించినఁగాని
నీఘ్నసక్రోధియై • దిగులువడఁడు
బాంధవులందఱు • బాధనీకేలన్న
శాంతుఁడౌఁగానియు • సహ్యపడఁడు

తే॥గీ॥ కాసిరాఁపూర్విక విడువక • కలితగాఢ
భక్తిఁ దేశాభివృద్ధికై • పాటుపడుచు
నార్యసమ్మతుఁడగునుదే • శాభిమాని
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస!॥ 57

సీ॥ ప్రజల బాగడ్డుఁ ♦ బాటింపఁ డెప్పుడును
దేశాభిమాని ప్ర ♦ కాశసుమతి
స్వీయలాభంబునుఁ ♦ జింతింపఁ డెన్నఁడును
దేశాభిమాని ప్ర ♦ కాశసుమతి
మొగ మిచ్చ కములను ♦ మొదలాడఁ డేయెడ
దేశాభిమాని ప్ర ♦ కాశసుమతి
యాత్మ గౌరవమున ♦ కపకృతిఁ దేడెందు
దేశాభిమాని ప్ర ♦ కాశసుమతి
తే॥గీ॥ యాడి తప్పఁడు ధర్మము ♦ వీడఁబోఁడు
కలిత సత్కీర్తి గనుచును ♦ గర్వపడఁడు
శాంతి నెడిపించు జనుల దే ♦ శాభిమాని
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 58

సీ॥ పట్ట పరీక్షలఁ ♦ బ్యాసుఁ జేసితిమంచు
యోగ్యతా పత్రము ♦ లొందువారు
సంస్కృతాంధ్రకవిత్వ♦సార్వభౌములమంచుఁ
బంగారు పతకముల్ ♦ బడయువారు
నాహితాగ్నికుటుంబ♦మాహితాగ్నులమంచుఁ
గర్ణకుండలముల ♦ గ్రాలువారు
ధర్మమూర్తులవలెఁ ♦ దలఁ ద్రిప్పుకొనుచును
మంచి బిరుదుల నా ♦ర్జించువారు
తే॥గీ॥ విత్తసము పార్జనముజేసి ♦ వెలయువారుఁ
బ్రబల రాజ్యాధిపతులౌచు ♦ వఱలువారు
దేశభక్తుల తరగతి ♦ దిగువవారు
అఖిలజనపోష ! ప్రకటమా♦యావిలాస!॥59

సీ॥ అన్యదేశమ్ముల ♦ కఱుగ నచ్చునియంచు
వెడలి వచ్చిన వారిఁ ♦ బిలువఁడొకఁడు
విధవా వివాహముల్ ♦ వృద్ధిగావలెనంచుఁ
దనయింటిలోఁగోడుఁ ♦ దలఁపఁడొకఁడు
దిగువజాతులఁ బైకి ♦ దేనలెనని యంచు
దగ్గరా నెడ వారి ♦ దరుమునొకఁడు
కుంటికి గ్రుడ్డికిఁ ♦ గూడిడవలెనంచు
వారు వచ్చిన దల్పు ♦ వైచునొకఁడు
తే॥గీ॥ తాను పలికిన పద్ధతిఁ ♦ దప్పిపోక
చెప్పినట్టులఁ జేసెడి ♦ స్థిరగుణుండు
లక్షకొక్కండైన లెక్కఁ దే ♦ లంగలండె?
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥60

సీ॥ యజ్ఞమ్ము నొనరించి ♦ యగ్నిహోత్రము నార్పు
విప్రు నెవ్వరు వెలి ♦ వేయలేరు
బ్రాంది విస్కీలను ♦ బల్మొఱు గ్రోలెడి
విప్రు నెవ్వరు వెలి ♦ వేయలేరు
కులకాంత విడనాడి ♦ వెలయాలి సేవించు
విప్రు నెవ్వరు వెలి ♦ వేయలేరు
కూటసాక్ష్యము లిచ్చి ♦ కొంపలం ముంచెడు
విప్రు నెవ్వరు వెలి ♦ వేయలేరు
తే॥గీ॥ చదువు నేర్వంగ సన్య దే ♦ శముల కేగు
బుద్ధిమంతుల వెలివేయఁ ♦ బూనఁగలరు
మాదు విప్రత్వ తత్వమి ♦ మ్మాడ్కి యయ్యె
నఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస !॥61

సీ॥ మా పాఠశాలల ♦ మతినీతివిషయము
లింపుమీఱంగ బో ♦ ధింపవలయు
మా సంఘనాయకుల్ ♦ మా న్వృద్ధికనువై సం
బెన్ని ధర్మముల స్థా ♦ పింపవలయు
మా విప్రవరులంత ♦ మహనీయబుద్ధులై
శుద్ధిసభలనిల్పఁ ♦ జూడవలయు
మా ప్రభువరులంత ♦ మా పురోవృద్ధికై
తెంపుతో ధనము వె ♦ చ్చింపవలయు
తే॥గీ॥ మా వివాహంపు బద్ధతుల్ ♦ మాఱవలయు
మా దురాచారమౌర్ఖ్యముల్ ♦ మాఱవలయు
నపుడుకద దేశ మభివృద్ధి ♦ నందఁగనును
యఖిలజనపోష! పరికటమా ♦ యావిలాస॥62

సీ॥ ఉపమకాశీలపో ♦ నుంపురుముస్మృంపు
తీర్మానములనెంచి ♦ తెలుపఁజోరు
తెలుపరుపోనింపు ♦ తెలిపిన వానిని
స్థిరబుద్ధినర్థముం ♦ జేసికొనరు
చేయరుపోనింపు ♦ చేసెడువారెనిఁ
జక్కఁగాముందుకు ♦ సాగనీరు
సాగనీయనివారు ♦ సభనుండిపోవరు
పోవుచువారెనిఁ ♦ బోవనీరు
తే॥గీ॥ ప్రతినలంబల్కి యాచరిం ♦ పంగరకట !
సభలు నటనస్థలంబుల ♦ సాటియయ్యెఁ
గడుపుఁజించినఁగాళ్ళపైఁ ♦ బడునుదండ్రి !
యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!॥63

సీ॥ కవితాప్రబంధమ్ము ♦ గల్గిన ఫలమేమి ?
సద్గ్రంథరచనము ♦ సలుపకున్న
నధికవిత్తంబుతో ♦ నలరిన ఫలమేమి ?
మించియర్థులనాద ♦ రించకున్న
వివిధవిద్యలనేర్చి ♦ వెలసిన ఫలమేమి ?
చెలఁగిశిష్యులకుఁదా ♦ జెప్పకున్న
ఘనశౌర్యసంపత్తి ♦ గల్గిన ఫలమేమి ?
దుష్టశత్రులఁగూలఁ ♦ ద్రోయకున్న
తే॥గీ॥ నెన్నియుండిన నిష్ఫలం ♦ బెంచిచూడ
బంధుమిత్రులకియ్యగాఁ ♦ బడక యున్న
నమలవిఖ్యాత ! యోయిద ♦ యాసమేత !
యఖిలజనపోష ! ప్రకటమా ♦ యావిలాస !॥64

సీ॥ తగవుఁదీర్చెడు పెద్ద • తలలేనియావీడు
వీడుగాదదిపల్లె • కాడుగాని
యాదరంబునబిడ్డ • కన్నమ్మనిడనమ్మ
యమ్మగాదామెపె • ద్దమ్మగాని
గుణవంతురాలైన • కులసతిలేనిల్లు
యిల్లుగాదదిబొమ్మ • రిల్లుగాని
యర్థగాంభీర్యమ్ము • సరయలేనిచదువు
చదువుగాదదివెఱ్ఱి • చదువుగాని
తే॥గీ॥ కుజనమైత్రికివెరువని • గుండెఁదలఁప
గుండెకాదదిపెనురాతి • గుండెకాని
యాశ్రితావనధౌరేయ! • యమరగేయ!
యఖిలజనపోష!ప్రకటమా•యావిలాస!॥65

సీ॥ మారవంచకరూప! • మానితగుణదీప!
శత్రుభీకరచాప! • సత్యలాప!
భక్తమానసచోర! • భవవిచారవిదూర!
నిర్మలగుణధీర • నిర్వికార!
యంధతమసోమ! • యతిజనసుత్రామ!
పరమపావననామ! • భవవిరామ!
సామగానవిలోల! • సాధురక్షణశీల!
పరయజ్ఞపరిపాల! క్రొ • పాలవాల!

తే॥గీ॥ యంచుఁదమిదీరఁ గాస్మరి • యించనట్టి
మానవునిజన్మజన్మయే? • మదిఁదలంప
భూమికొకకొంతభారమై • పొలుచుఁగాక
సఖలజనపోష! ప్రకటమా•యావిలాస!॥ 66

సీ॥ ఆధారమంబువు • లై ననునావకు
　　సోపలనీరుండ • లోపమగుట
గణ్డధారుండందుఁ • గలుగుజలంబునుఁ
　　దోడించినడిపించి • తుదనుజేర్చు
నటులసంసారంబు • నందుంచునాలోన
　　సంసారచింతల • సాగనీక
నాజీవయాత్రను • నడిపించిచేర్పవే
　　గమ్యస్థలంబునుఁ • గరుణతోడ
తే॥గీ॥ సుంకమేమందువోనము • స్కృతులెసుమ్మ
　　యధికమర్పింపఁగాఁజాల • నయ్య ! పత్రి
　　పుష్పఫలతోయములఁదృప్తిఁ•బొందుతండ్రి!
　　యఖిలజనపోష!ప్రకటమా•యావిలాస!॥67

సీ॥ చెడుతలంపులునన్నుఁ ♦ జేరకుండెడియట్లు
కలవానితోఁదృష్టిఁ ♦ గాంచునట్లు
యింద్రియంబులునన్ను ♦ హింససేయనియట్లు
చిత్తంబునీదరిఁ ♦ జేరునట్లు
అనృతవాక్యమునోట ♦ నాడకుండెడియట్లు
భవదీయనామముల్ ♦ బలుకునట్లు
చెడియన్యులంజేరి ♦ చేయిఁజాచనియట్లు
పొసగఁదుర్థులకునే ♦ నొసఁగునట్లు
తే॥గీ॥ దేవదేవేశ ! యాశీర్వ ♦ దింపుమయ్య
భక్తపరిపాలనీకివే ♦ వందనమ్ము
లేమిసేయఁగగలవాఁడ ♦ నింతకంటె
యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస॥!68

సీ॥ నిశ్చల భక్తితో ♦ నిన్ను వర్ణించెడి
రాజబాటా పోత ♦ రాజు కెఱుక
తన్మయత్వంబుతోఁ ♦ దగ నిన్ను గీర్తించు
రక్తి పద్ధతి త్యాగ ♦ రాజు కెఱుక
స్థాన దృక్కులనిన్నుఁ ♦ జక్కంగ సరికట్టు
మంచి మార్గమ్ము వే ♦ మన్న కెఱుక
భూతదయాసక్తి ♦ చేత నిన్ గనుఁగొను
పుణ్య పథమ్ము నా ♦ బుద్ధుఁ డెఱుఁగు
తే॥గీ॥ నెఱుక యెఱుఁగని మాకిఁక ♦ నేది తెరవొ?
యేవిధమ్మున నినుఁజేరు ♦ టెట్టులగునొ?
ప్రేమనెవ్వారు మము గార ♦ వింతురయ్య!
యఖిల జనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 69

సీ॥ ధన ధాన్య వస్తు వా ♦ హన దాస జనముల
నధిక మిమ్మంచు ని ♦ న్నడుగఁబోవ
నరుఁడైన మోక్షరా ♦ జ్యావాసముఁ కునన్
గొంపోవమని నిన్నుఁ ♦ గోరఁబోవ
నాశాంత విశ్రాంత ♦ మా యశంబిమ్మని
పేరాశతో నిన్ను ♦ వేడఁబోవ
హఠయోగ సాధన ♦ నణిమాది సిద్ధుల
దయసేయమనినిన్నుఁ ♦ దలఁపఁబోవ
తే॥గీ॥ పదులు వందలు నరకముల్ ♦ వచ్చుఁగాక
భయము జెందనుజుమి తృణ♦ప్రాయమనెద
మఱువఁజేయకు నీ నామ♦మహిమమొకటి
యఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥70

సీ॥ ఇంటిలోపల నిద్ర • నేర్పుచుండగఁ దల్లి
ప్రేమతో నొత్తి ముద్దుఁ • బెట్టికొనుచుఁ
జందమామా రావె • జాబిల్లి రావెయన్
పాటఁ బాడుచు నెత్తి • పట్టి శశిని
జూపి యా మోఖంబు • సూక్ష్మతఁ జోఁగొట్టి
యానంద మందించు • నల్లనీవు
యిల్లు వాకిలిలోన • యుయ్యాలి వలలోనఁ
దగులాటముం జెంది • వగచుమమ్ము

తే॥ జ్ఞాన చంద్ర సుదర్శనా • సాదరమున
విగత శోకులఁ జేయవే • విమల చరిత
నైహికేచ్ఛల నిస్పృహా • నందఁజేసి
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస! ॥71

సీ॥ అందమై యొప్పెడు • నాటవస్తువుఁ దెచ్చి
యటుచూపి యిటుచూపి • యాదరించి
స్త్రీత్వంబు నిమ్మని • తఱుచుమగాఁ బీడించు
తనయుని మఱపించుఁ • దగ్గనోలె
యర్ధాంగ నామముల • యాసను గల్పించి
యతి దయతోఁ సుత • నాదరించి
స్వర్లోక మిమ్మని • పలుమాఱు ఘోషించు
మమ్మును మఱపింతె • మాయఁ జేసి
తే॥గీ॥ పలదు నలపెయ్య గూగతి • నలవడయ్య
యశ్వైశ్వర్య నై ముఖ్య • మునఁ జేసి
శాశ్వతంబైన పదమిచ్చి • సాఁకుమయ్య!
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస!॥72

సీ॥ భాండంబులనుగొను • పడతులు దొలుదొల్త
మొట్టి పరీక్షించి • గట్టివానిఁ
గొను చందానఁ • జేకొందువేమమ్మ
నాపదలను. మొట్టు • లట్టు మొట్టి
గట్టి యోటుల నెప్డు • కనిపట్టి బాపురే !
యీమర్మమందఱు • నెఱుఁగఁగలరె !
యాపదల్ చనుదేర • హా దైవమా! యని
దూఱుచుందురు నిన్ను • దోసమనక
తే॥గీ॥ ప్రభుప్రశంసమ ! భవదీయ • పరమశక్తి
యింతవఱకని తెల్పు వా • రెవ్వరైన
నుండి యుండిరె? సృష్టిలో • నొకటనైన
నఖిలజనపోష !ప్రకటమా•యావిలాస!॥ 73

సీ॥ తలఁపుల స్వప్నమువకఁ ♦ దల గొట్టించి,
నీ దయ వచ్చునా? ♦ రాదు రామ
క్రోధముఁ గెలువక ♦ గుణశాలి ఁ జుక్కొన్న
నీ దయ వచ్చునా? ♦ రాదు రామ
మోహమ్ము విడువక ♦ ముక్కు మూసి మాత్రి
నీ దయ వచ్చునా? ♦ రాదు రామ
సహసమ్ము నెఱుఁగక ♦ జపములఁ ద్రిప్పఁ
నీ దయ వచ్చునా? ♦ రాదు రామ
తే॥గీ॥ వృత్తి మాహాత్మ్య శాంతి సం ♦ పత్తి యలర
మోహ లోభాదులనువీడి ♦ ముదితుఁడగుచు
నిన్ను సేవించు నాతండె ♦ నిన్నుగాంచు
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 74

సీ॥ కామాది షట్కములన్ ♦ గడతేర్చి పరిశుద్ధ
హృదయుఁడై యీశ్వర♦పదయుగమ్ము
స [illegible] గ నమ్మిన ♦ సమ్మతి గ్ర [illegible] రాయించి
నిత్య విచార వి ♦ శ్రాంతిఁ బొంద
యందలి నిరుపమా ♦ నంద సౌఖ్యముఁబొంది
దారేష ణాదులఁ ♦ జేరనీక
కష్ట సుఖమ్ముల ♦ గణనము సేయక
యజ్ఞాన జనముల ♦ నాదరించి
తే॥గీ॥ భక్తిఁ దెలియింప బోధించు ♦ వాఁడె ఘనుఁడు
వాఁడె వేదాంతి వాఁడె సి ♦ వాఁడుగాని
పరుల హింసించువాఁడు నీ భక్తుఁడౌనె?
యఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥ 75

సీ॥ గడప దాటినతోనె ♦ కాశి దవ్వెంతని
యనుగుచుండెదు వాని ♦ యెట్టిరీతిఁ
గన్ను మూసి తెఱచి ♦ కనరాఁడు దైవంబు
యేమి సేయుదు నిఁక ♦ నేది దారి
యనుచు నిస్పృహఁ జెందు ♦ సంతతివారము
మాకేడ నినుగాంచు ♦ మార్గమేడ
యెన్ని బాధల నోర్చి ♦ యెందఱఁ బెద్దల
సేవింపవలెఁ గార్య ♦ సిద్ధికొఱకుఁ
తే॥గీ॥ గష్ట పడకుండ ఫలమెట్లు ♦ కలుగఁగలదు ?
దిగకఁబూర్వమె లోతెట్లు ♦ తెలియఁగలదు ?
భక్త లోకైక ! సర్వేశ ! ♦ పాపనాశ !
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 76

సీ॥ భవదీయగుణములఁ ♦ బ్రస్తుతించెదమన్న
నిర్గుణుండవటంచు ♦ నెఱుకపడియె
భవదీయరూపమున్ ♦ వర్ణింతమనుకొన్న
నాకారమే లేద ♦ టంచుఁదెలిసె
భవదీయనామముల్ ♦ బ్రకటింతమనుకొన్న
నవితొల్తనే లేవ ♦ టంచువింటి
భవదీయచేష్టలఁ ♦ బరిగణింతమటన్న
నవిలేనె లేవని ♦ యందఱనిరి
తే॥గీ॥ యేమిసేయుదునింకనే ♦ నెట్లునిన్ను
వినుతియొనరింపఁజాలుదు ♦ విప్పిచెప్పు
మాదరముఁబూనిభక్తసం ♦ ఘాభిమాని!
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస॥ 77

సీ॥ సకలంబునీవయై • యకలంకముఁ సుం
వనియెఱింగియునిన్నుఁ • గానఁగలేక
యేరూపువాఁడవో, • యెక్కడనుండెదో
యేపాత్రమేమని • యెంచిఁదిరొయు
యనుచుఁగించిజ్ఞత్వ • మున గ్రంథశోధనఁ
జిక్కియుచ్చపుదారిఁ • ద్రొక్కలేక
తికమకలానుచు • దిక్కేదియునులేక
పరితాపపడితినా • పాపబుద్ధి
తే॥గీ॥ నీస్వరూపంబునీవయే • నిశ్చయించి
గురునిపోలికఁదేల్చుచుఁ • గరుణమీఱ
శాంతినొనఁగూర్పఁగదవెయో • సత్యదేవ!
యఖిలజనపోష!॥పకటమా • యావిలాస!॥78

సీ॥ ఉయ్యాలలో బిడ్డ • నుండుమఱచిపోయి
యూరెల్లవెదకెడి • యువిదనాఁడి,-
మాహృదయంబుల • మాప్రభువుండఁగా
నందందుఁగలఁడంచు • నరుఁగుచుంటి
మాయాసమునుజెంది • యప్పలలో మున్గి
కలదేభువినియింత • కంటెనెట్టి
చదివినారవుఁ గొన్ని • సద్గ్రంథములనైన
యర్థమెఱుంగమి • నర్థమయ్యె
తే॥గీ॥ నిట్టిపండితవర్యుల • మెంచిచూడఁ
గలియుగమునకుఁదగినట్టి • ఘనులమయ్య
పుణ్యజనపక్ష ! అక్షయ • భువనరక్ష
యఖిలజనపోష!ప్రకటమా•యావిలాస!॥79

సీ॥ నర్తకుండొకఁడుదా ♦ నాతిరూపముదాల్చి
యెన్నివగలఁజూపి ♦ యెట్టులున్న
నదియెఱింగిన యతం ♦ డా టక్కులంజూచి
యణుమాత్రమును మోహ♦మందనట్లు
మాయ సంసారంబు ♦ మాకుఁ జూపింపుచు
మఱుఁగునఁడాగొని ♦ మరులఁగొలుప
జగముమిథ్యయనినఁ ♦ జదువెఱింగినవాఁడు
పై తొలుంగులఁజూచి♦భ్రమలఁబడక
తే॥గీ॥ నీ విలాసము లివియంచు ♦ నిశ్చయించి
సత్య వస్తువు గనుగొంచు ♦ సంతసించు
సకల దుర్జన మదభంగ! ♦ సాధుసంగ!
యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!॥80

సీ॥ తన కంఠమున నున్న • ఘన రత్న హారమున్
మఱచి హారంబేది ? • మాయమయ్యె
నని విచారముజెంది • యా పెట్టె నీ పెట్టెఁ
జూచుచు నడయాడఁ • జూచి హితుఁడు
వెఱ్ఱివే నీమెడ • వ్రేలాడునది కాదె ?
చూడకయీరీతిఁ • జూడనగునె ?
యని తెల్ప నౌనౌను • కనుఁగొనలేనైతి
మఱచియున్నాఁడనీ • మాటవలనఁ
తే॥గీ॥ గాంచఁగల్గితి సుఖముగాఁ • కంఠమందు
నుడిగినవానిఁబోలితి • మర్త్యులేము
తెలుపవలెనెవ్వరైన నమఁ • దలివినట్టుల
నఖిలజనపోష! ప్రకటమా • యావిలాస!॥ 81

సీ॥ ఉగ్గుపాలిడునాఁడె • యుడలుడ హాయి నాఁ
దల్లుల పాటను • దలఁచిచూడ
నుపనిషదర్థమం • దుండి యుండెనటంచుఁ
దెలియవచ్చె మదీయ • దృష్టి కిప్పు
డట్టి పంచాక్షరి • నతిప్రేమ నుపదేశ
మందిచ్చి పెనిచిన • యమ్మకంటె
నిమ్మహి గురువులిం • కెవ్వారుగావలె
గురువులకెల్లను • గురియ యాపె
తే॥గీ॥ యామె పాదాబ్జములగొల్చు • టట్టె విడిచి
మాయగురువులసేవను • జేయనేల?
తల్లి కంటెను దైవము • ధరణిఁగలదె?
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస!॥ 82

సీ॥ ద్వైతబుద్ధిని నిన్నుఁ ♦ బ్రార్థించియుండ న
ద్వైత భావన నహం ♦ బ్రహ్మమనఁగ
నానందమయ్యెనే ♦ నైతి నన్నియుఁగూడ
నాకంటెఁ బరమ ము ♦ ల్లోకములను
నెదకిచూచిన లేదు ♦ వింతయ్యెఁ దొల్లింటి
వృత్తులన్నియును ని ♦ వృత్తియయ్యెఁ
బలుక నేదియులేదు ♦ బ్రహ్మంబె సర్వంబుఁ
బాపురే ! యీ గుట్టు ♦ బ్రహ్మవిదులె
తే॥గీ॥ కాని యితరులు తుదముట్టఁ ♦ గానలేరు
శాంతవార్ధిని గంటిని ♦ శాంతమయ్యె
నవ్వువచ్చెను వింతైన ♦ నవ్వువచ్చె
నఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥ 83

సీ॥ నాయభీష్టములను ♦ నాయెత్తుగడలను
నాప్రయత్నంబుల ♦ నాదు తెలివి
నాధనసంపద ♦ నామానసంబును
నాశక్తియుక్తుల ♦ నావ్రతముల
నాజపతపముల ♦ నాప్రార్థనములను
నాస్నానసంధ్యల ♦ నాదుభక్తి
నానమస్కృతులను ♦ నాకుదిస్థల
నాగ్రంథరచనను ♦ నాదుఁగవిత

తే॥గీ॥ మొదలుగాఁగలసర్వమున్ ♦ హృదయపూర్వ
కముగసర్పించినాఁడని ♦ కృపముగనింక
నెట్లునడిపించుకొనెదవొ ♦ యిష్టమయ్య
యఖిలజనపోష! ప్రకటమాయావిలాస!॥ 84

సీ॥ రణములులేకుండ ♦ రారాజులందఱు
సదయులై ప్రజలనే ♦ లుదురుగాక
అతివర్షములులేని ♦ గతిమేఘుఘనదాత
సస్యానుకూలుఁడై ♦ సాకుఁగాక
హైందవ స్త్రీలకు ♦ నంత్యజాతులకును
గలిగినయుద్ధముల్ ♦ దొలఁగుఁగాక
ఆరోగ్యవంతులై ♦ నూరేండ్లదనుకస్వ
తంత్రులై జనులుజీ ♦ వింత్రుగాక
తే॥గీ॥ మారిదుర్భిక్షములప్రభ ♦ మఱలుగాక
అన్నవస్త్రాదులిఁకఁజౌక ♦ యగునుగాక
కవితనూతనఫక్కిని ♦ గాంచుఁగాక
ధర్మమేవృద్ధిఁజెందుచుఁ ♦ దనరుఁగాక !॥85

సీ॥ భారమధ్యోషుఁగుటుం • బమునీడ్వఁజాలక
శాస్త్రవిజ్ఞానప్ర • సక్తిలేక
నాత్మగౌరవమును • నణుగంట దిగఁద్రొక్క
యాచనాపద్ధతి • నాశ్రయించి
విత్తాపహారమున • వెనుదీయఁగాఁబోక
పరమునుమది నెంచి • భయముపడక
కలగృహస్థులనెల్లఁ • గాంచనూరూరేగి
యజ్ఞమ్మనుచుద్రవ్య • మడిగి తెచ్చి
తే॥గీ॥ ధర్మపద్ధతిఁ బలెఁగొంత • తంతునడిపి
ముందుఁదాంబూలమునుమాత్ర • మందఁగోరు
స్వార్థపరుఁడేడస్వర్లోక • సౌఖ్యమేడ
యఖిలజనపోష! ప్రకటమా • యావిలాస!॥86

సీ॥ బొమ్మలపెండ్లిండ్లఁ ♦ బోలెనిన్నారమై
పైవారుగావించు ♦ పరిణయములు
వరశుల్కశేషమున్ ♦ బలిసంతమునలాగి
జోకుననొనరించు ♦ శోభనములు
వంచకవృత్తితో ♦ లంచముల్ గ్రహియించి
తప్పుఁగ్రమ్మఁగఁజేయు ♦ దానములును
నొరులగీర్తినిఁగని ♦ యోరువఁగాలేక
మసిఁబూయఁజేయువి ♦ మర్శనములు
తే॥గీ॥ మేలునొసగూర్పఁజాలునే ♦ మీఁదనైనఁ
జేయవెన్నఁడుఁజేయవు ♦ చేయవనుచుఁ
జాటువాఁడనునేనుమో ♦ మోటపడక
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥87

సీ॥ తొలుకారు నీలంపు ♦ జలదగర్జన మయూ
రములపింఛముల్ విప్పి ♦ ప్రమదమొప్ప
నర్తనంబొనరించు ♦ నట్లునీభక్తులు
తాళమృదంగవి ♦ ధ్వానమాత్ర
వికసితచిత్తులై ♦ వేవేగనీకృతుల్
పాడుదురనియుబ్బి ♦ యాడుచుండు
భానుతేజంబును ♦ బరికింపనోర్వక
దాఁగియుండెడిదివాం ♦ధమ్ములాడ్కి
తే॥గీ॥ భక్తగానమ్ము వినఁబోక ♦ పందయగుచు
మూఢచిత్తులు సేరును ♦ మూలలందుఁ
జిత్రచిత్రంబులుండెనీ సృష్టియందు
నఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥ 88

సీ॥ హార్ద్రప్రాద్దున తేచి ♦ బుద్ధిస్వచ్ఛము జేసి
జంత్రిగాత్రిమ్ముల ♦ జతనుపఱిచి
శార్వ్యస్వరంబుతో ♦ జక్కనిగీతమ్ము
నాలాపనము సేసిపోయిబిరాఁ
బాడుచునాడుచు ♦ భక్తినిమగ్నుఁడై
యైహికసంబంధ ♦ మట్టిమఱచి
దివ్యదృక్కునవిన్నుఁ ♦ దేఱిచూచెడు భాగ్య
మహరహంబెవ్వాని ♦ కనుభవంబొ

తే॥గీ॥ యతఁడుమహనీయపూరుషుఁ ♦ డతనిజన్మ
ముత్తమోత్తమమనియన ♦ నొప్పుఁగాదె
భక్తహృత్పద్మవాస! కృ ♦ పావికాస
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥ 89

సీ॥ దీపకళికఁజూచి ♦ తిననచ్చు ననుకొని
పరువెత్తియద్దానఁ ♦ బడెడుకీట
కములచందంబునఁ ♦ గలకటాసంసార
కూపంబునందునఁ ♦ గూలిపోవు
చుంటిమందతిసౌఖ్య ♦ ముంచున నెడివెత్రి
నొకరివెన్క నొకర ♦ ములుకులిడుచు
మాకుధైర్యముఁదెల్పి ♦ మమ్ముద్ధరింపంగఁ
దెరువుఁజూపుమువేఱు ♦ దిక్కులేదు
తే॥గీ॥ శరణుఁజొచ్చితిమయ్యనీ ♦ చరణములకు
నితరదైవంబులనువేడి ♦ యెఱుఁగమయ్య!
జననమరణరహితభక్త ♦ సంఘవిహిత !
సఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥ 90

సీ॥ ఉపవాసములఁజేసి ♦ యుప్పపిండినిదిని
కాయమ్ముశుష్కింపఁ ♦ జేయువారు
నగ్నిహోత్రములోన ♦ నాజ్యమ్మువోయుచు
బాగకండ్లలోఁజొరఁ ♦ బోగులువారు
దీర్ఘయాత్రిలటంచుఁ ♦ దిండికిమాడుచు
నక్కటాయనుచును ♦ సొక్కువారు
జపతపంబులదేహ ♦ సౌఖ్యంబువోవఁగఁ
బైత్యాధికపుబాధఁ ♦ బడెడువారు
తే॥గీ॥ యజ్ఞయాగాదులనుజేసి ♦ యలయువారు
వ్రతములొనరించిపలుపాట్లఁ ♦ బడెడువారు
దేశభక్తులసరిరారు ♦ లేశమైన
నఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస!॥ 91

సీ॥ రజతాచలేంద్రమ్ము ♦ నిజనివాసంబైన
శివుఁడుభిక్షాటనఁ ♦ జేయవలసె
సకలవిద్యలకధి ♦ ష్ఠానదైవంబైన
విధి గులాలకవృత్తి ♦ వేడవలసె
సాహసక్రియుక్త ♦ సత్ప్రకాశుండైన
దినకరుండెప్పుడు ♦ తిరుగవలసె
చక్రధరుండైన ♦ సర్వేశ్వరుండును
దశరూపములఁదాల్చి ♦ తనరవలసె
తే॥గీ॥ నక్కటా! యస్మదాదుల ♦ దిక్కుఁ కేది
నిన్ను నెపపెట్టఁ బనిలేదు ♦ నిక్కమరయ
ననుభవింపంగవలెఁగర్మ ♦ మందఱిలను
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 92

సీ॥ అస్వతంత్రపురాజు • నాశ్రయించుటకంటె
బిచ్చమెత్తుట మేలు • బిడియముడిగి
కోపధారులతోడఁ • గూర్మిసేయుటకంటె
వరసాత్త్వికులతోటి • పాదు మేలు
సేవచే లభియించు • శ్రీరాజ్యములకంటె
స్వచ్ఛందవృత్తిలో • జావ మేలు
కూటసాక్ష్యములచేఁ • గూర్చులక్షలకంటెఁ
గష్టార్జితంబౌక • కాసు మేలు
తే॥గీ॥ పరులహింసించితినుటకంటె • పస్తు మేలు
జారవృత్తి నిముసుకంటెఁ • జావు మేలు
సచ్చిదానందరక్షిత! • సాధుబృంద!
భక్తజనపోష! ప్రకటమాయావిలాస!॥ 93

సీ॥ వేదవేదాంగముల్ ♦ వ్యర్థిగావలెనంచు
నెంచియింగ్లీషుఁజె ♦ ప్పించునొకఁడు
కన్యలనమ్ముట ♦ ఘనముగాదనియంచు
బుత్రికలనునమ్మి ♦ పుచ్చునొకఁడు
అనృతమాడుటకంటె ♦ నఘమున్న దేయంచు
గూటసాక్షులసమ ♦ కూర్చునొకఁడు
పరులదూషించుట ♦ పాడిగాదనియంచు
జాటుననిందింప ♦ సాగునొకఁడు

తే॥గీ॥ కానిపలికినరీతిగా ♦ గలుషముడిగి
సంచరింపఁగఁగలిగిన ♦ సజ్జనుండు
లక్షకొకఁడైనలెక్కకుదే ♦ లంగలండె?
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస!॥ 94

సీ॥ వెలగలనగలుండ ♦ బిచ్చమేటికియనఁ
　　గులవృత్తియంచునుఁ♦బలుకునొకఁడు
దివ్యమాహాలముండఁ ♦ దిరిపమేటికియన
　　నాచారమిదితప్ప ♦ దనునొకండు
అయిదారువేలుండ ♦ యాచనమ్మేలన
　　నలవాటుమానలే ♦ ననునొకండు
నీవంటివానికీ ♦ నీచవృత్తేమన
　　నదిమాకనుశ్రుత ♦ మనునొకండు
తే॥గీ॥ కాని హేయంపుఁబనియది♦గర్హ్యమనుచుఁ
　　గలిమిగలిగియుఁదలఁపరీ ♦ కాలమందు
　　నిఖలదుర్జనసంశిక్షు ! ♦ నీరజాక్షు !
　　యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!॥95

సీ॥ ఆసఁబాయుటకంటె, ♦ నానందమిల లేదు
శాంతంబుకంటె భూ ♦ షణము లేదు
సత్యమానంబుకంటె ♦ సద్వ్రతంబిల లేదు
శమదమంబులకంటె ♦ శక్తి లేదు
ఆర్తరక్షణకంటె ♦ నధికపుణ్యము లేదు
సమానమ్ముకంటె వి ♦ శ్రాంతి లేదు
తన్నెఱుంగుటకంటెఁ ♦ దత్త్వమింతయు లేదు
పరపీడకంటెఁ బా ♦ పమ్ము లేదు
తే॥గీ॥ ఘన విరాగమ్ముకంటె భా ♦ గ్యమ్ము లేదు
దైవచింతనకంటె సు ♦ తపము లేదు
సుజన సంసేవనముకంటె ♦ సుఖము లేదు
అహహ జనులార! ప్రకటమా ♦ యా విలాస!॥ 96

సీ॥ పరుషవాక్యంబులఁ ♦ బల్కక మృదుభాష
ధారాళముగఁ బల్కు ♦ నోరు నోరు
కనుబీదలం గాచి ♦ వడి నెట్టిఁ బాలిక
గారవంబునఁ జూచు ♦ కన్ను కన్ను
సత్పాత్రదానమ్ము ♦ సలుపుచో జంకక
కడునుత్సుకత సాగు ♦ కరము కరము
పాపన్నులం జూచు ♦ నాపట్లఁ దాఁగక
తగనడ్డువడి నట్టి ♦ తనువు తనువు
తే॥గీ॥ సకలజనులకు వేద్యమౌ ♦ చదువు చదువు
పరమసుఖమును నొనఁగూర్చు ♦ పాట పాట
ప్రజల బిడ్డలగాఁ జూచు ♦ ప్రభువు ప్రభువు
యఖిలజనపోష! ప్రకటమాయావిలాస!॥ 97

సీ॥ గాఢాతపంబుచే ♦ గాసిఁజెందెదమంచు
జెట్లనీడలదయ ♦ చేసినావు
చెమ్మటచేఁగల్గు ♦ చీదరసెడబాపఁ
బయ్యెరఁజల్లఁగాఁ ♦ బంపినావు
దాహంబుచేఁజాలఁ ♦ దల్లడిల్లెదమంచుఁ
బుచ్చపండ్లనుమాకు ♦ నిచ్చినావు
కన్నులకాహ్లాద ♦ కరములై యొప్పెడి
క్రోటనుమొక్కలఁ ♦ గూర్చినావు
తే॥గీ॥ పలువిధమ్ములపూవుల ♦ ఫలరసముల
నొక్కవేసంగికై మాకుఁ ♦ జక్కఁజేసి
యున్ననిన్నెట్లుమఱతుమో ♦ యెన్నకుండ
నఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! ॥98

సీ॥ రణశూరులై నట్టి ♦ రారాజులందఱు
మరణంబునందుట ♦ సరసి యరసి
తనయాయువంతయుఁ ♦ దగ్గుచున్నదికదా
యంచుమానసమున ♦ నెంచి యెంచి
తనపాపపుణ్యముల్ ♦ దనవెంటవచ్చును
ధనమురాదనుమాటఁ ♦ దలఁచి తలఁచి
సతతంబునీశ్వర ♦ చరణాంబుజమ్ముల
నెమ్మసంబంధున ♦ నమ్మి నమ్మి !
తే॥గీ॥ యనుపమానందసౌఖ్యంబు ♦ నందుచుండు
జ్ఞాననేత్రంబుఁగల్గిన సాధుపురుషుఁ
డమరసంసేవ్య!యుపనిష ♦ దర్థగేయ
యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!॥99

సీ॥ ఆసంబొయుటకంటె ♦ నానందమిల లేదు
శాంతంబుకంటెభూ ♦ షణము లేదు
సత్యమాడుటకంటె ♦ సద్వ్రతంబిల లేదు
కులసతీరతికంటె ♦ గుణము లేదు
దీనరక్షణకంటె ♦ దివ్యపుణ్యము లేదు
సహవాసమ్ముకంటెవి ♦ శ్రాంతి లేదు
తన్నెఱుంగుటకంటె ♦ తత్త్వమేమియు లేదు
పరపీడకంటెపా ♦ పంబు లేదు

తే।గీ। ఘనవిరాగమ్ముకంటెభా ♦ గ్యమ్ము లేదు
దైవచింతనకంటెను ♦ తపము లేదు
సుజనసంసేవనముకంటె ♦ సుఖముగలదె
యఖిలజనపోష! ప్రకటమా ♦ యావిలాస! 100

సీ॥ అనుదినంబునుజేయు ♦ నదిచేయుటయెగాని
వింతకార్యంబుర ♦ వ్వంతయుండ
దనుదినంబునుగన్న ♦ యవికనుటేఁగాని
శోభనంబగుచూపు ♦ సుంతయుండ
దనుదినంబునుగ్రోలు ♦ నదిగ్రోలుటయెగాని
నూతనామృతమూను ♦ చేతయుండ
దనుదినంబునుబాడు ♦ నదిపాడుటయెగాని
పరమోత్తమంబైన ♦ పాటలేదు
తే॥గీ॥ వినువుజనియించెనిందేమి ♦ రసములేక
కలితదయతోడనన్నావఁ ♦ గలిగియున్న
శాంతిదయచేయఁగదవెనా ♦ స్వాంతమందు
నఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!॥ 101

సీ॥ నిన్నుసంస్తుతిసేయ ♦ నున్నంతనేమేను
పొంగిగగుర్పాటు ♦ నొందునేమొ
నిన్నుఁగీర్తనసేయ ♦ నున్నంతనేఁగన్ను
లానందబిందువు ♦ లనుపునేమొ
నిన్నుధ్యానముసేయ ♦ నిశ్చయపడినంత
పొరిమనఃపద్మము ♦ విరియునేమొ
నిన్నుఁబూజింపఁగా ♦ నెన్నంగఁగరములు
బిఱ్ఱబిఱ్ఱనీడెస ♦ కరుగునేమొ

తే॥గీ॥ యహహా! తావకీయాకర్ష ♦ ణాతిశయమె
యిన్నిఁటికిమూలమింకవేఱె ♦ యెన్ననేల?
సర్వజీవైకరక్షయో ♦ సాధుదీక్ష
యఖిలజనపోష! ప్రకటమాయావిలాస!॥102

సీ। దేశాభిమానులే ♦ దేవతాసములన
భ్రాజితకీర్తినౌ ♦ రోజిసాక్షి
దేశాభిమానులే ♦ దేవతాసములన
గురుతరభక్తుఁడౌ ♦ గోఖ్లెసాక్షి
దేశాభిమానులే ♦ దేవతాసములన
నలలోకమాన్యుఁడౌ ♦ తిలకుసాక్షి
దేశాభిమానులే ♦ దేవతాసములన
ధరమహాత్మాగాంధి ♦ వరుఁడెసాక్షి
తే।గీ। యటులఁగాకున్న బహుయశః♦పటిమతోడ
దేశమందుఁ భాసిల్లి ♦ దినదినంబు
ప్రజలఁ ప్రణతులందంగఁగా ♦ రణముకలదె
యఖిలజనపోష! ప్రకటమా♦యావిలాస! 103

సీ॥ తనువులనిత్యముల్ ♦ తగనమ్మరాదని
బోధింపనీవుకాం ♦ పోయినావ!
ప్రవిమలవైరాగ్య ♦ భాగ్యమేఘనమని
బోధింపనీవుకాం ♦ పోయినావ!
పూర్వకర్మఫలంబుఁ ♦ బొందుటధ్రువమంచు
బోధింపనీవుకాం ♦ పోయినావ!
కాలమొకేరీతిఁ ♦ గడువదేరికిఁవని
బోధింపనీవుకాం ♦ పోయినావ!
తే॥గీ॥ నాదుభార్యనుమాణిక్య ♦ నామవతిని
నామమాత్రఁపుటానంద ♦ నామవర్ష
భాద్రపదకృష్ణదశమిమా ♦ పటెనిద్రుటిని
యఖిలజనపోష!ప్రకటమా♦యావిలాస!104

సీ॥ అఘటనఘటనాస ♦ మర్థుండనేనఁజూ
తెలిసికొమ్మనినాకుఁ ♦ దెలుపనొక్కొ,-
దారాసుతాదులు ♦ ధనధాన్యసంపదల్
బుణరూపకములన్న ♦ గణనకొక్కొ,-
నీజీవితమ్మున ♦ నిదియ రెండవభాగ
మాశ్చర్యపడెదేల ♦ యనఁగనొక్కొ,-
పుత్రసంతానమ్ముఁ ♦ బొందెదీతడవంచు
బ్రజలెల్లననుఁగూర్చి ♦ పలుకనొక్కొ,-

తే.॥గీ॥ నేనుయీవరకెన్నఁడు ♦ నెఱుఁగనట్టి
కలితసౌమ్యభవానినా ♦ కన్యనెన్ని
నాకుభార్యఁగనొనఁగూర్చి ♦ నాఁడవౌర
యఖిలజనపోష! ప్రకటమా ♦ మాయావిలాస! 105

శుద్ధపత్రము

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
ఆంకితములో		శ్వేశునిం, ...	శ్వేశుని,
2	3	సప్గ్రింధ ...	సప్గ్రింథ
4	7	గొ ్న ...	గొన్న
4	10	యు ్నను ...	యున్నను
8	7	తన శుభ్ర ...	తను శుభ్ర
9	3	నమ్మ్రకై ...	నమునకై
11	1	గనుగంధ+కుండ ...	గనుగందకుండ
18	8	పడెదు గనులు ...	బడెదు గనులు
18	11	♦ మా, ...	మా ♦
20	1	నెమలి ...	నెమిలి,
25	1	స్వభాగ్యమంతయు	స్వరభాగ్యమంతయు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
30	9	చెద్గాముల,	[పె చేష్టలను
34	4	నదులకుఁ ద్రోవఁజూ	నదులకునిచ్చెజలము,
34	9	యోంచిప	... యోజింప,
37	6	ట్లంటి నేము	... టంటి నేను,
40	5	ధర్మరుడను	... ధర్మపరుడను,
41	3	నీర్ష	.. నీర్ష్వి
41	5	సేవగయుచుచు,	.. సేవగించుచు,
42	1	మొక్కి	... మ్రొక్కి
44	11	యెదురవల్కి	... యెదురుపల్కి
52	10	బడునవియూ,	... బడునవియె.
54	6	త్ప్రవవరులు	... త్రిభువరులును,

పుట.	పంక్తి.	తప్పు.		ఒప్పు.
58	1	బొగడ్త	...	బొగడ్తలఁ
66	8	పరయజ్ఞపరిపాల,		వరయజ్ఞపాల,
69	5	సరికట్టు	...	నరికట్టు
79	6	కలదే భువి,	...	కలదెభు
83	2	నహిం	...	నహం,
83	4	ఒరమము	...	ఒరముము
90	12	నఖిల	...	యఖిల
93	9	తినుటకంటె	..	తినుకంటె
94	11	లెక్కకుఁదే	...	లెక్కఁదే
97	3	బీదలంగాచి	...	బీదలంగాంచి,
102	10	మింకవేటె	...	మిఁకవేటె,

13484